18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

27 మంగళవారం ఆగస్టు 2024 పేజీలు 08


## శ్రీకృష్ణాలయంలో కృష్ణాష్టమి వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

వార్త 4లో



# వైభవంగా శ్రీ క్రిష్ణాష్టమి వేడుకలు

ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న పుత్తా కుటుంబ సభ్యులు

బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే





కమలాపురం మేజర్‌న్యూస్ : పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలో వెలసిన శ్రీరాధాకృష్ణ ఆలయంలో వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు సోమవారం ఆలయం ఎనిమిదవ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ రాధాకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు..శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి సతీమణి సరళమ్మ, ఎమ్మెల్యే చైతన్యరెడ్డి సతీమణి శ్రీ చైతన్యతో పాటు యువ నాయకులు లక్ష్మిరెడ్డి దంపతులు పాల్గొన్నారు..అనంతరం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి యువ నాయకుడు లక్ష్మిరెడ్డి తో కలిసి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా వేకువ జాము నుండి వేద పండితులు మంత్రోచ్ఛారణతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. సుప్రభాతముతో ప్రారంభంకాబడి గోపూజ,మూలమూర్తికి అభిషేకం, సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణము. భజనలు తులసి సహస్రనామార్చన, కుంకుమార్చన, నక్షత్ర కుంభహారతి, వేదస్వస్తి, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మండలం నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రాధాకృష్ణన్ దర్శించుకున్నారు విచ్చేసే భక్తులకు తీర్థప్రసాదాలు, తోపాటు మధ్యాహ్నం అన్న ప్రసాదాన్ని అందజేశారు.సాయంత్రం ఆలయ ఆవరణ సమీపాన ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించి ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ముగ్గులు పోటీలలో మహిళా విజేతలకు నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు.అదే విధంగా సాయంత్రం ఉంజల్ సేవ,చతుర్వేద పారాయణం, 2లో




**రైల్వే కోడూరు నియోజకవర్గంలో పనిచేసేందుకు అధికారుల వెనకడుగు**

**గతంలో జరిగిన అవకతవకలే కారణం**

**నాయకుల మధ్య పోరు తట్టుకోలేమంటున్న రెవెన్యూ అధికారులు**

**నియోజవర్గానికి రాకుండా ముందుగానే జారుకుంటున్న రెవిన్యూ అధికారులు**

**ఇన్చార్జిలే అధిక కాలం సేవలు**

**ప్రస్తుతం కూడా ఇన్చార్జిలే గతి అయ్యే అవకాశం..**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గం పేరు చెబితే శాసనసభ్యులు దళితుడైన, పెత్తనం మాత్రం అగ్రవర్ణాలదే. ఏ పార్టీ అధికారంలో ఉన్న ఇక్కడ రెడ్డి,కమ్మ, కాపు నాయకులే పెత్తనం కొనసాగిస్తారు. ఇక నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాలలోనూ స్థానిక నాయకులతో పాట నియోజకవర్గ నాయకుల పెత్తనం అధికంగా ఉంటుంది. అది ఎంతలా ఉంటుంది అంటే ఒక వర్గానికి పని చేస్తే ఇంకొక వర్గం ఊరుకోదు, మరి మధ్యలో నలిగిపోయేది ఎవరు అంటే అధికారులే. ప్రస్తుతం రైల్వే కోడూరు నియోజకవర్గంలో అన్ని శాఖల కంటే రెవెన్యూ శాఖలో అధికారులు ఈ నియోజకవర్గానికి రావాలంటే వెనకడుగు వేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో కూడా చాలా మండలాలలో ఇన్చార్జిలతోనే కాలం గడిపి బాగానే వైసీపీ నాయకులు వెనకేసుకున్నారని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. అయితే ప్రస్తుతం ప్రభుత్వం మారినా గత తప్పిదాలు వెంటాడుతుండడంతో రైల్వే కోడూరు నియోజకవర్గంలో తాసిల్దారులుగా వచ్చేందుకు అనేకమంది ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం బదిలీల జోరు కొనసాగుతుండడంతో బతుకు జీవుడా అనుకుంటూ ఇక్కడ ఉన్న అధికారులు చాలామంది ఇతర ప్రాంతాలకు పోయేందుకు ఉత్సాహం చెబుతున్నారు. మరి ఇంతలా రైల్వే కోడూరు నియోజకవర్గంలో అధికారులు భయపడడానికి కారణం 4లో

## నేత్రదానంతో అంధులకు ఈ అందాల లోకాన్ని చూపిద్దాం

పట్టభద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : నేత్రదానంతో అంధులకు ఈ అందాల లోకాన్ని చూపిద్దాం అని తద్వారా మనిషి మరణం తరువాత కూడా జీవించే నేత్రదానాన్ని ప్రోత్సాహిద్దాం అని పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి జాతీయ 2లో

# కారును ఢీకొన్న కంటైనర్

## ఐదు మంది మృతి

చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : కడప రాయచోటి జాతీయ రహదారిలోని గువ్వల చెరువు ఘాట్ రోడ్డులోని ఆరో మలుపు వద్ద సోమవారం సాయంత్రం కంటైనర్ కారును ఢీకొన్న ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి కెళితే రాయచోటి వైపు నుండి కంటైనర్ లారీ కడప వైపు వస్తుండగా అదే సమయంలో కడప నుండి రాయచోటి వైపుకు కారు వెళుతుండగా ఆరో మలుపు వద్దకు రాగానే కంటైనర్ అదుపుతప్పి కారుపై దూసుకెళ్లింది. అనంతరం కంటైనర్ లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందినట్లు 4లో



# మానవత మూర్తి మధర్ థెరిస్సా

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: మానవ సేవే మాధవ సేవగా భావించిన మహెూన్నత మానవత మూర్తి మధర్ థెరిస్సా అని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. సోమవారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మధర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రార్థించే పెదాలకంటే సేవ చేసే చేతులు మిన్న అని మధర్ థెరిస్సా నిరుపించారన్నారు. కుష్టు రోగులకు, బిక్షగాళ్లు, దేశదిమర్లకు, అనాధ శిశువులకు ఆశ్రయించారని తెలిపారు. ఆమె అందరికీ ఆదర్శమన్నారు. సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు, అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, వినయ్, రాజా, మదార్, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణుడి సందేశం మానవాళికి అనుసరణీయం

## ఎస్పీ హర్షవర్ధన్ రాజు




కడప క్రైమ్, మేజర్‌న్యూస్: శ్రీకృష్ణుని సందేశం మానవాళికి అనుసరణీయమని ఎస్పీ హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు, పోలీసులకు , వారి కుటుంబ సభ్యులకు , మీడియా సోదరులకు కడప జిల్లా పోలీసు శాఖ తరపున కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐపియస్ గారు శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కృష్ణాష్టమి రోజు శ్రీ కృష్ణుడు మీ యొక్క ఒత్తిళ్ళను , ఆందోళనలన్నింటినీ తొలగించి మీకు మీ కుటుంబ సభ్యులకు ప్రేమ, శాంతి, ఆనందాన్ని అందివ్వాలని కోరారు. శ్రీకృష్ణజన్మాష్టమి సామరస్యపూర్వక సమాజాన్ని నిర్మించడానికి పునాదిని ధృవీకరిస్తుందని శ్రీ కృష్ణుడు తన సందేశంలో పేర్కొన్నారు. ఈ పర్వదినం సందర్భంగా ప్రజలలో సోదరభావం, స్నేహం మరియు సామరస్యం మరింత బలోపేతం కావాలని శ్రీకృష్ణ పరమాత్ముని జన్మాష్టమి సందర్భంగా ప్రజల జీవితాల్లో సంతోషం వెల్లివిరియాలని ఎస్పీ ఆకాంక్షించారు.

## నేత్రదానంతో అంధులకు ఈ అందాల లోకాన్ని చూపిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

నేత్రదాన పక్షోత్స వాలలో భాగంగా పోస్టర్‌ల ఆవిష్కరణ కార్యక్రమంలో పేర్కొన్నారు. జిల్లా అం ధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు 2024 పోస్టర్‌ల ఆవిష్కరణ కార్యక్రమం పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నివాసం నందు నేత్రదానం పై అవగాహనా పోస్టర్‌లు ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తు తం సమాజంలో ఎంతోమంది చూపు కోల్పోయి అంధత్వం తో బాధపడుతూ ఈ ప్రపంచాన్ని చూడలేక నేత్రదానం కోసం ఎదురుచూస్తూ ఉన్నారని, అలాం టి వారికి వెలుగు ప్రసాదించాలంటే కేవలం నేత్రదానం తో మాత్రమే సాధ్యం అని, కావున మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధులకు ఈ అందాల లోకాన్ని చూపిద్దాం అని, ప్రజల్లో అపోహలు పోగొట్టి అవగాహనా కార్యక్రమాలతో ప్రజలను చైతన్య పరచాలసిన బాధ్యత ప్రతిఒక్కరికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాస మితి అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షురాలు అనూష, ప్రధాన కార్యదర్శి హేమలత, శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా సూర్య డిజిటల్స్ ఇజ్రాయెల్, సభ్యులు విజయ, రాజు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని రద్దు చేసేందుకు మనువాదుల కుట్ర

## ఆర్‌పిఐ లీగల్ సెల్ చైర్మన్ వై. రమేష్ బాబు



కడప అర్బన్, మేజర్‌న్యూస్: ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని రద్దు చేసేందుకు మనువాదులు కుట్ర పన్నుతున్నారని,ఈ విషయం లో కేంద్ర బిజెపి ప్రభుత్వం దళితుల పట్ల వివక్షత చూపిస్తోందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ) రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వై రమేష్ బాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు సోమవారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దళితుల పై జరిగిన దమన కాండలు అనేకం ఉన్నాయని చెప్పారు చుండూరు, కారంచేడు, నీరుకొండ,పాదిరి కుప్పం లాంటి ప్రాంతాల్లో అగ్రవర్ణ దురహంకారులు విచక్షణా రహితంగా దాడులు చేసి దళితులను ఊచకోత కోసిన సంఘటనలు నేటికీ దళితులు మరచి పోలేదని చెప్పారు ఈ నేపథ్యంలో ఉవ్వెత్తున ఎగసిన దళిత ఉద్యమ ఫలితంగా ఆనాడు దాదాపు 100 మంది పార్లమెంటు సభ్యుల నాయకత్వంలో అప్పటి రాష్ట్రపతి కే.ఆర్ నారాయణకు మెమొరాండం ఇవ్వడంతో వాళ్ళు రాజీ చేసేందుకు కూడా సిద్ధప డ్డారని గుర్తు చేశారు దాని ఫలితంగా రక్షణ కవచంలా ఏర్పాటు చేసిందే ఈ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టమని తెలిపారు అయితే మనువాదులు, మతోన్మాదులు ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసి ఎత్తి వేయడానికి కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మనువాద జడ్జీలు కొత్త ఇంటర్ పిటీషినర్ల తీర్పు ల్లో చెప్పడం శోచనీయమన్నారు నేడు సుప్రీం కోర్టు కూడా ఎస్సీ వర్గీకరణ పై రాజ్యాంగానికి విరుద్ధంగా తీర్పులు ఇస్తూ న్యాయ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని వాపోయారు చుండూరు సంఘటన సమయంలో జడ్జిగా ఉన్న ఎన్ వి రమణ సమక్షంలోనే కేసును కొట్టి వేయడంతో కేవలం నాలుగు రోజుల కే.ఎన్.వి రమణ సుప్రీంకోర్టు న్యాయమూర్తి కావడం గమనార్హమన్నారు అలాగే నేటి సిజే డి వై చంద్ర ఛూడ్ తన తండ్రి వైవీ చంద్ర ఛూడ్ పలుకుబడితో 35 ఏళ్లకే బాంబే హైకోర్టు కు నామినేట్ చేయబడ్డారని చెప్పారు.న్యాయ స్థానాల్లో కూడా, దళితులకు ఒక న్యాయం, ఆదిపత్య కులాలకు మరో న్యాయం జరుగుతోందని విమర్శించారు.

# త్రైత సిద్ధాంత జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కృష్ణ అష్టమి వేడుకలు



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ ఆధ్వర్యంలో జమ్మల మడుగు టౌన్‌లో మధ్యాహ్నం 2గంటలకు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి ముఖ్యఅతిథిగా అర్బన్ సిఐ లింగప్ప పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ సార్ మురళి యాదవ్ మరియు ఎల్. రామకృష్ణారెడ్డి సిఇఆర్డిఎస్ చైర్మన్ హాజరవడం జరిగింది. కార్యక్రమం అనంతరం పల్లకి ఊరేగింపు 2 గంటలకు ప్రారంభమై 5 గంటల వరకు ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయం పూజాది కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ముని రెడ్డి కాంప్లెక్స్ కృష్ణ వేదిక నుండిపాత బస్టాండ్ సర్కిల్ పూల మార్కెట్ మీదుగా అంబా భవాని దేవాలయం మరియు నారాపుర స్వామి దేవాలయం మీదుగ తిరిగి మునిరెడ్డి కాంప్లెక్స్ దగ్గరికి చేరుకోవడం జరుగిందిగ్రామస్థులు అధిక సంఖ్యలో విచ్చేసి దైవ దర్శనం చేసుకునీ లో కృష్ణ ష్టమి వేడుకలో పాల్గొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి లోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం “మోక్షం నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా కృష్ణ పక్షంలో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీ కృష్ణుడు జన్మించడం జరిగింది.. శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానం ను ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు.. లేదంటే అజ్ఞానిగా ఉండి అమావాస్య చీకటి పోతాడు , అంటే జన్మలలోకి వెళతాడు అని అర్థం. అందుకే శ్రీ కృష్ణుడు పౌర్ణమి – అమావాస్య లకి మధ్య లో ఉన్న అష్టమినే ఎంచుకుని జగద్గురువుగా పుట్టడం జరిగిం ది. కార్యక్రమంలో లిత్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు పి.రంగనాయకులు, నాగరాజు, సాయి , రమణ, నారాయణరెడ్డి, నరసింహ, సందీప్, వెంకటరెడ్డి, చలపతి, మల్లీశ్వరి, పాల్గొనడం జరిగినది.

# కృష్ణాష్టమి మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని వేణుగోపాల స్వామి గుడిలో జరిగిన కృష్ణాష్టమి మహెూత్సవాన్ని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, కలసపాడు జడ్పిటిసి గురువిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు పలువురు నాయకులు తిలకించారు. వీరు ఆలయ నిర్వాహకులతో పాటు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాలువా, పూలమాలతో వేద పండితులు ఆశీర్వదించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ దుష్టశిక్షణ, శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశానిర్దేశం చేసిన మార్గదర్శి శ్రీకృష్ణ భగవానుడు. కృష్ణ తత్వం ద్వారా సమస్త మానవాళి జాగృతం కావాలని కోరుకుంటూ, ప్రజలందరికీ శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పెసల నరసింహులు, అచ్యుత తదితరులు పాల్గొన్నారు.

# ఫోలతల ఈవో కృష్ణ నాయక్‌కు సన్మానం



పెండ్లిమర్రి, మెజర్‌న్యూస్: పెండ్లిమర్రి మండలం గంగనపల్లి పంచాయతీ పొలతల క్షేత్రం కార్య నిర్వహణ అధికారి కృష్ణ నాయక్‌కు సోమవారం పోలతల మాజీ చైర్మన్ శంకర్ రెడ్డి ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఆంజనేయులు ఆయనకు పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్షేత్రానికి ఈవో గా కృష్ణ నాయక్ రెండవసారి బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకుడు చక్రి. వినాయక స్వామి అర్చకుడు. సత్యనారాయణ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ క్రిష్ణాష్టమి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)



అర్చన, మంగళ హారతి నిర్వహించబడునున్నట్టు తెలిపారు. రాత్రికి 8 సంవత్సరాలలోపు చిన్న పిల్లలతో శ్రీకృష్ణ వేషధారణలను చేపట్టిన అనంతరం చిన్నికానుకలు అందజేయబడతాయని తెలిపారు. రాత్రి8 గంటలకు ఉత్సవవిగ్రహాలను పట్టణ పురవీధుల్లో ఊరేగింపు చేపట్టనున్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. బండలాగురు పోటీలలో విజేతలకు వరుసగా 40 000. 30.000. 20.000. 10 .000.5000 వేల రూపాయలు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి చైతన్య రెడ్డి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతి అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఖాదర్ బాషా కంకర్ సుబ్బారెడ్డి వాసుదేవరెడ్డి రాఘవరెడ్డి జంపాల నరసింహారెడ్డి దివాకర్ రెడ్డి ప్రసాద్ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి తదితరులు శంకర్ యాదవ్ పాల్గొన్నారు .

సూర్య
27 మంగళవారం, ఆగస్టు 2024

# ఎమ్మెల్సీ యేసుదాసుపై మాజీ వడ్డెర సంఘం చైర్మన్ మురళి మండిపాటు



పీలేరు మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లాపీలేరు నియోజక వర్గం, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు విలేకరుల సమావేశం రాష్ట్ర వడ్డెర సంఘం మాజీ చైర్మన్ మురళి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ మురళి మాట్లాడుతూ..2014 సంవత్సరం నుంచి 2019 సంవత్సరం వరకు వడేరా లకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబు నాయుడు దే అన్నారు. 2014 సంవత్సరం మునుపు పనిముట్ల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి కార్మికులుగా పని చేసుకోవా ల్సిన పరిస్థితి అటువంటి దాన్ని కార్పొరేషన్ పేరుతో నిధులు ఏర్పాటు చేసి పనిముట్లను సమకూర్చిన నాయ కుడు చంద్ర బాబు నాయుడు అని గుర్తు చేశారు. గత 2019 నుండి 2024 సంవత్సరం వరకు వడ్డెరలను విభజించి పాలించిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అని అన్నారు. ఇక్కడ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలు వడ్డెరలను ఏనాడు కూడా చూసిన దాఖలాలే లేదు అని గుర్తు చేశారు. గతంలో ఐదేళ్లలో ఏసుబాబు కార్పొరేషన్ నిధులు గురించి గుర్తు రానిది ఇప్పుడు గుర్తొచ్చింది. ఎమ్మెల్సీ ఏసుదాసు వంటివారు ఉన్నఫలంగా వడ్డెర కులస్తులపై ప్రేమ అనురాగాలు పెరిగి ప్రెస్ మీట్‌లు పెట్టడంపై హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి వడ్డెరలని ఏనాడు కూడా ఓటర్లుగా కూడా చూడలేదు. ఇక్కడే కాకుండా ఇతర జిల్లాల్లో కూడా భూములు లాక్కొని భూతంధాలు చేశారే తప్ప ఎప్పుడూ కూడా ప్రజా సమస్యల పట్ల వాళ్ల తండ్రి కొడుకులు పాటుపడలేదు. వడ్డెర కులస్తులు అందరూ కూడా ఎమ్మెల్సీ ఏసుబాబుని నమ్మే పరిస్థితి లేదు అని ఈ సందర్భంగా తెలిపారు.

# శ్రీకృష్ణ పరమాత్ముని సేవలో మద్దిరెడ్డి, పసుపులేటి చలపతి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని అనపగుట్ట గోవర్ధన గిరిపై వెలసిన శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ పరమాత్మ ఆలయం లో సోమ వారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరి గాయి. ఈ వేడుకలకు తంబళ్లపల్లి మల్లయ్యకొండ ఆలయ చైర్మన్ కను గొండ మద్దిరెడ్డి, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి,ఆయన కుమారుడు పసుపులేటి శశి, కోడలు లావణ్య హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు వీరికి ఘన స్వాగతం పలికి స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసా దాలను అందజేశారు. ఈ సందర్భంగా మద్దిరెడ్డి,పసుపులేటి చలపతిలు మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడి గీతోపదేశం మానవాళి జీవనానికి ముక్తి మార్గమని తెలిపారు. ఆలయ కమిటీ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేసిందని అభినందించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో శ్రీకృష్ణుని ఆలయం అద్భు తంగా ఉందని కొనియాడారు. ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని వెల్లడించారు.

# టిడిపి విభాగం పనితీరు ప్రశంసనీయం : ఎమ్మెల్యే



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : 2024లో కూటమి అధి కారం చేజెక్కిం చుకోవడంలో మన టిడిపి విభాగం పనితీరు ప్రశంస నీయమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మన టిడిపి విభాగంలో సమర్థ వంతంగా పనిచేసిన వారికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసా పత్రాలను ప్రకటించారు.ఇందులో భాగంగా మదనపల్లి నియోజకవర్గంలో మన టిడిపి విభాగంలో చురుకుగా పనిచేసిన నిరంజన్ నానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఏ విభాగంలోనైనా సమర్థవంతంగా పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. టిడిపిని అధికారంలోకి తీసుకురావడానికి మన టిడిపి విభాగం క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. అనంతరం నిరం జన్ నాని మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడా నికి శక్తి వంచన లేకుండా పని చేశామని, మన టిడిపి యాప్ ద్వారా తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. తమ శ్రమకు లభించిన ప్రతిఫలమే ఈ ప్రశంసా పత్రమన్నారు. భవిష్యత్తులో మరింత కష్టపడి పనిచేసే తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా తయారు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# రోడ్డు ఆక్రమణదారులపై చర్యలు చేపట్టడంలో ఎందుకు నిర్లక్ష్యం?

పీలేరు మేజర్ న్యూస్ పీలేరు పట్టణం ఎల్.బి.యస్. రోడ్డు నుంచి లక్ష్మీ పురం, అజంతా టాకీస్, బండ్ల వీధి, పటేల్ వీధి, సుందర రాజుల వీధి, ఎర్రమ రెడ్డి గుట్ట, ప్రాంతాలకు వెళ్ళు దారిని ఆక్ర మించి అక్రమ కట్టడాల నిర్మాణాల వల్ల నిత్యం రద్దీగా ఉండే దారిని ఆక్రమించి ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు నిర్వహించడం జరిగింది ఐతే ఉదయం, సాయంత్రం, అదే ప్రాంతంలో ఉన్న నారాయణ, శ్రీచైతన్య,ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, స్కూల్ బస్సులు, ఎన్నో వ్యయ ప్రయాసాలకు గురై వెళ్లే పరిస్థితులు నెలకొని ఉన్నాయి రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది సుమారు 10 వేల జనాభా కలిగిన ప్రాంతాలకు ముఖద్వారమైన రోడ్డు అక్ర మణకు గురైఅక్రమ కట్టడాలకు నిలయంగా మారింది ఈ విషయంపై చర్యలు తీసుకొని అక్రమణకు గురై నిర్మించిన కట్టడాలను తొలగించి ఆ ప్రాంత ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఈనెల 18 ఆదివారం వాట్సాప్ గ్రూప్ లో మెస్సేజ్ పెట్టగా రెవిన్యూ శాఖ వారు తుతు మం త్రంగా వచ్చి రోడ్డుకు సంబందించి స్కెచ్ తీసుకువస్తామని వెళ్లి నేటికి 8రోజులు గడుస్తున్నా ఎలాంటి పురోగతి లేదు ఈ నేపథ్యంలో 20వ తేదీన గురుమెహన్ జోక్యం చేసుకొని ఒక వైపు రోడ్డుకు మాత్రమే అక్రమణను తొలగించినారు మరొక వైపు రోడ్డు అక్రమణదారులపై చర్యలు కనపడలేదు ఇదే రోజున మాలమహానాడు ఆధ్వ ర్యంలో రెవిన్యూశాఖ వారికి ఈ సమస్యపై వినతిపత్రం సమర్పించి నేటికీ వారం కావస్తున్నా ఇటు పంచాయతీ అధికారులు గాని రెవిన్యూ శాఖ అధికారులు గాని రోడ్డు దురాక్రమణ చేసి కట్టడాలు చేసి వారిపై ఎలాంటి చర్యలు కానరాలేదు భవిష్యత్ కార్యాచరణలో భాగంగా విద్యార్థుల తల్లిదం డ్రులను ప్రజలను కలుపుకొని పీలేరు శాసన సభ్యులకు, జిల్లా కలెక్టర్‌కు, జిల్లా మంత్రికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలోని రాజనగర్ సమీపంలో ఉన్న వేణు గోపాల స్వామి ఆలయ మునందు సోమవారం ఘనంగా కృష్ణాష్టమి పండుగ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా సోమవారం తెల్లవారు జామునుండే భక్తులు విరివిగా పాల్గొని దేవాలయంలో కళ్యాణ నిర్వహించారు. ఆలయ కమిటీ వారు ఎటువంటి ఆటంకాలు జరగకుండా వచ్చిన భక్తులకు ఏర్పాట్లను చక్కగా రూపొందించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నరసింహులు, బత్తిన గంగయ్య, వెంక టయ్య తో పాటు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# భవిష్యత్తులో సేంద్రియ వ్యవసాయానికి పెద్దపీట



కురబలకోట మేజర్ న్యూస్ : రానున్నకాలం ప్రకృతి వ్యవసాయా నిదేనని కురబలకోట వ్యవసాయ మహిళా ఉత్పత్తి దారుల సంఘం (మాస్ ) ఆర్గనైజర్ నేత్ర అన్నారు. సోమవారం స్థానిక ఆర్ ఆర్ ఎస్ భవనంలో ఆసంఘం ఐదవ వార్షికోత్సవం నిర్వాహించారు. ఈ సందర్బంగా ఆమె మాటడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గ చూపాలని కోరారు. ముఖ్యంగా మహిళా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపినప్పుడే దేశం ఆరోగ్యం వైపు పయ నించ గలదని సూచించారు. ప్రకృతి వ్యవసాయమంటే సేంద్రియ వ్యవసాయమేనని ఆమె అన్నారు. పంటలు సాగుచేయ్యడంలో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడ కాన్ని తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయానికి ప్రాదాన్యత ఇవ్వాలని మహి ళలకు ఆమె పిలుపు నిచ్చారు.రసాయణాల వల్ల భూమి తన సహజ తత్వాన్ని కోల్పోతుందని ఆమె అన్నారు. అందులో పంటలు పండక చీడ పీడలు ఎక్కువై రైతులు నష్ట పోవలసి వస్తుందన్నారు. అందులో పండిన ఆహార దాన్యాలను తినడం వలన ప్రజలు ఆరోగ్యాన్ని కోల్పోవలసి వస్తుందని అన్నారు. సేంద్రియ వ్యవసాయంద్వారా పండించిన పంటలను తినడంద్వారా జీవరాసుల ఆరోగ్యం, ఆయుష్షు పెరుగుతుంది అన్నారు. సేంద్రియ వ్యవసాయం వైపు ప్రజలు మొగ్గు చూపేలా చెయ్యడమే ఈసంస్థ ముఖ్య లక్షం అని అన్నారు. మహిళా రైతులు సేంద్రియ వ్యవసాయం ప్రోత్సహించడం, ఆర్థికంగా బలోపేతం చెయడమే లక్షంగా పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాస్ అధ్యక్షులు గణేష్ కుమారి, కార్యదర్శి హేమ, దేవకి, నెత్రాలతో పాటు అధిక సంఖ్యలో సంఘ సభ్యులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : శ్రీకృష్ణ జన్మాష్టమి వేడు కలు సోమ వారం పట్టణంలోని అనపగుట్ట,గోవర్ధనగిరిపై వెలసిన శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణుని ఆలయం నందు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ శ్రీకృష్ణుని ఆలయం నిర్మాణం రాయలసీమకే తలమానికంగా ఉందని అన్నారు. ఇక కృష్ణాష్టమి వేడుకలకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేశారని, ఆలయ కమిటీ కృషిని కొనియాడారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకి స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

## రాజంపేట డిఎస్పి సుధాకర్



నందలూరు, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా నందలూరు మండలం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికముగా డి.ఎస్.పి తనిఖీ చేశారు. అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని రాజంపేట డిఎస్పి సుధాకర్ తెలియజేశారు. పోలీస్ స్టేషన్లోని పలు రకాల రికార్డులను పరిశీలించారు అందులో ఒక గ్రేవ్ కేసులోని ముద్దాయిని అరెస్టు పెండింగ్లో ఉన్నందున వారం రోజులు అరెస్ట్ చేయమని నందలూరు ఎస్సైని ఆదేశిం చారు. కొత్త చట్టాలపై మండల పరిధిలోని శాంతి భద్రతలు పరీక్షించాలని అసాంఘిక కార్యక్రమాలు ఎక్కడ జరిగిన అరికట్టలని రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోని నివారించాలని బస్టాండ్ కూడలి లోని ట్రాఫిక్ సమస్యను నియంత్రించాలని ముఖ్యంగా 18 సంవత్సరాల్లోపు పిల్లలు ఎవరైనా వాహనాలు తోలితే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు వాహనాలతో ప్రతి ఒక్కరూ లైసెన్సులు కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్స్ సిబ్బంది ఏఎస్ఐ శంకర్ నాయక్,రాముడు హెడ్ కానిస్టేబుల్ పరమేష్, శామీర్ భాష, దిలీప్, రవితేజ ,శీను పాల్గొన్నారు.

## గ్రూప్ 1, 2 మెయిన్స్ పరీక్ష తేదీలు ప్రకటించాలి

### రాష్ట్ర కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు

కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1,2 మెన్స్ తో పాటు జూనియర్, లెక్చరర్ డిగ్రీ లెక్చరర్ ఇతర ఉద్యోగ నియామక పరీక్షల తేదీలు తక్షణమే ప్రకటించాలని, డీఎస్సీ పరీక్షలు ఆఫ్ లైన్ లో నిర్వహించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు కోరారు సోమవారం హెూచిమిన్ భవన్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తాన ని చెప్పి ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా నిరుద్యోగులు నిలువునా మోసం చేసిందన్నారు తీరా ఎన్నికల ముందు నోటిఫికేషన్లు ఇచ్చి పోయిందన్నారు గ్రూప్ 1,2 ప్రాథమిక పరీక్ష ఫలితాలు విడుదల చేశారని మెయిన్స్ పరీక్షలు వాయిదా వేశారు అయితే ఎప్పుడు నిర్వహిస్తారనేది ప్రస్తుత లేకపోవడంతో అభ్యర్థులు ఆందోళన గురవుతున్నారన్నారు చిన్న ఉద్యోగులు ఇతర ప్రైవేటు ఉద్యోగులు ఉద్యోగాలు మానుకొని గ్రూప్ వన్ టు కోసం సన్నద్ధమవుతు న్నారని పరీక్ష తేదీ ఖరారు చేయకపోవడంతో అయోమయ పరిస్థితి గురవు తున్నారని అంతేకాకుండా జూనియర్ లెక్చరర్ డిగ్రీ లెక్చరర్ ఇతర నియామక పరీక్షలు అన్నింటికీ పరీక్ష తేదీలు ప్రకటించాలని కోరారు ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వి గంగా సురేష్ , కారనిర్వాహ కార్యదర్శి కే బ్రహ్మం, జిల్లా సహాయ కార్యదర్శి దేవా రాహుల్ నగర అధ్యక్షులు శివ నాగేంద్ర, ఉపాధ్యక్షులు నాగార్జునలు పాల్గొన్నారు.

## గుంతలను పూడ్చిన పోలీసులు

### ప్రత్యేక చొరవ చూపిన సిఐ,ఎస్ఐ,



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణం మెయిన్ రోడ్డులో అక్కడక్కడ ఇబ్బందికరంగా ఉన్న గుంతలను పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మరియు ఎస్సై కొండారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మట్టితో పూడ్చడం జరిగింది. వాహనదారులు గుంతల వల్ల చాలా ఇబ్బందులు ఎదు ర్కొంటున్న విషయాన్ని గమనించి పోలీసులు గుంతలను మట్టితో పూడ్చడం జరిగింది. పోరుమామిళ్ల నుండి రాష్ట్రరాజధాని విజయవాడకు వెళ్లే ప్రధాన రహదారి కావడం వల్ల ఈ గుంతలలో వాహనాలు వెళ్లాలంటే చాలా ఇబ్బంది కరంగా ఉండేది. పోలీసులు గుంతలు పూడ్చడం వలన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీకృష్ణాలయంలో కృష్ణాష్టమి వేడుకలు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక శివాలయం సమీపంలోని శ్రీకృష్ణాల యంలో జరుగుతున్న కృష్ణాష్టమి వేడు కలు సోమవారం రెండవ రోజుకు చేరు కున్నాయి. ఈ ఉత్సవాలలో సోమ వారం ఉదయం సుప్రభాత సేవ, శ్రీ వేణుగోపాల స్వామి మూల విరాట్టుకు, ఉత్సవ మూర్తులకు 108 కళశములతో అభిషేకం, మహాస్నపనం, అలంకార ములు, గణపతి, నవగ్రహ, విశ్వక్సేన, సుమన్యేశ్వర, అభయ ఆంజనేయ స్వామి, శ్రీకృష్ణ బీజాక్షర మూలమంత్ర హెూమములు, శ్రీ లక్ష్మీనారాయణ, లక్ష్మీ కుబేర, సుదర్శన హెూమములు, లఘు పూర్ణాహుతి, మహా నివేదన, మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం మాస్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో శ్రీరామ కృష్ణ కోలాట బృంధం, కొత్తపేట, సాయంత్రం 5-00 గంటలకు బండి మల్లిక ఆధ్వర్యంలో శ్రీ గరుడ గమన కోలాట భజన బృంధం వారిచే కోలాటం నిర్వహించబడును. సాయంత్రం ప్రదోషకాల పూజ, శ్రీకృష్ణ మూలమంత్ర జపం, దీక్షాహెూమం, మంగళహారతి, వేదస్వస్తి, తీర్థ ప్రసాద వినియోగం. రాత్రి 8-00 గంటలకు యదవల్లి రమణయ్య భాగవతార్ వారిచే హరికథ రాత్రి 12-00 గంటలకు శ్రీ కృష్ణుని జనన కాల సమయములో స్వామి వారికి విశేషపూజ, చిన్ని కృష్ణునికి ఊంజలసేవ లాలిపాటల కార్యక్రమం నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమాల్లో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ సాదరంగా ఆహ్వానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కారును ఢీకొన్న కంటైనర్

(మొదటి పేజీ తరువాయి)







పోలీసులు తెలిపారు. మృతులు చక్రాయపేట మండలం కొండ గురుపల్లె, వడ్డేపల్లికు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మృతులు గుజ్జిగారి నాగయ్య (46) వల్లపు చిన్న వెంకటమ్మ(50) వల్లపు నాగలక్ష్మి దేవి (35) ఖాద మియా గారి షరీఫ్(38) సమాచారాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు సీకే దిన్నె పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం శవాలను రిమ్స్ మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాకొద్దు బాబోయ్.. ఆ నియోజకవర్గం

(మొదటి పేజీ తరువాయి)

ఏమిటి అంటే గతంలో జరిగిన అవినీతే.

**అన్ని మండలాలలో భారీగా భూములు స్వాహ**

రైల్వే కోడూరు నియోజకవర్గం లో ఉన్న ఐదు మండలాలలో గత ప్రభుత్వంలో భారీగా భూములు స్వాహ అయ్యాయి.నాయకుల కనుసన్నల్లో వేల ఎకరాల భూములు పరుల పాలు అయ్యాయి.అలాగే అనేక గ్రామాల రికార్డులే తారుమారు అయ్యాయి అనే ఆరోపణలు ఉన్నాయి.గత ప్రభుత్వం లో తహశీల్దార్ ల స్థానంలో ఇన్చార్జి లను ఏర్పాటు చేసుకొని ఇష్టా రాజ్యంగా భూములు దోచుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం మారాక రోజుకొక భూదందా బయటికి వస్తుండడం తో కొత్తగా వచ్చిన అధికారులు కూడా ఇదేమి ఖర్మ రా బాబు అంటూ తలలు పట్టుకుంటున్నారు. గతంలో ఈ నియోజకవర్గంలో పనిచేసిన అధికారులందరూ ఎన్నికల ముందు ఇక్కడి నుంచి వెళ్లిపోవడంతో వారు చేసిన పాపం కొత్తగా వచ్చిన వారి మీద పడే అవకాశం ఉండడంతో పలువురు అధికారులు రైల్వే కోడూరు నియోజవర్గం అంటేనే పలువురు అధికారులు వెనకడుగు వేస్తున్నారు.మరి చూడాలి ఈ సారి అయినా తహశీల్దార్ లు రైల్వే కోడూరు కు వచ్చేందుకు ముందుకు వస్తారు ఏమో,,

**నాయకుల పెత్తనం అధికారులకు తల నొప్పే,,,**

నియోజకవర్గం లో నాయకులు ఎక్కువగా ఉండడం తో ఉండడం తో అధికారులకు తల నొప్పి వచ్చే అవకాశం మెండుగా ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.అందరు కూడా పార్టీ కి పని చేసిన నాయకులు కావడం,వైసిపి నాయకుల పెత్తనం కూడా నియోజకవర్గం లో అధికంగా ఉండడం తో అధికారులకు తల నొప్పులు తప్పవని ఆలోచనతో చాలా మంది రెవెన్యూ అధికారులు వెనకడుగు వేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే చాలామంది నియోజకవర్గంలో కొన్ని మండలాలకు వచ్చేందుకు ఆదేశాలు ఉన్న వారి మనసులో మాత్రం మాకొద్దు బాబోయ్ ఈ నియోజకవర్గ అంటూ సన్నిహితుల వద్ద వాపోతున్నారని సమాచారం. మరి చూడాలి రైల్వే కోడూరు నియోజకవర్గానికి వచ్చేందుకు తాహసిల్దార్లు సుముఖత చూపుతారో లేక ఇన్చార్జిలతోనే మరో ఐదేళ్లు నడుపుతారు చూడాలి.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

### కనులవిందుగా చిన్నారుల వేశధారణలు



చెన్నూరు మేజర్‌న్యూస్ : చెన్నూరు మండలంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న శ్రీ సీతారామ నామ సం కీర్తన క్షేత్రంలో వెలసిన రాధాకృష్ణ ఆలయం లో రాధాకృష్ణులకు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.అనంతరం మహి ళలు గోపూజ కార్యక్రమం నిర్వహించి గోమాతకు పూజలు చేసి రాధాకృష్ణులను దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించారు.అలాగే కొండపేటలో ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలో భాగంగా రాధాకృష్ణులను ప్రత్యేకంగా అలంకరించి రాధాకృష్ణ సంకీర్తనలతో భజనలు చేసి ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల్లో చిన్నారులకు వేసిన శ్రీకృష్ణుడు, సత్యభామ వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు అధ్యక్షుడు సురేంద్ర తెలిపారు. సోమ వారం ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో వాసవి మాత ను శ్రీకృష్ణుడిగా అలరించారు. అలాగే మహిళా మండలి అధ్య క్షురాలు ప్రవీణా ఆధ్వర్యంలో గోపూజ, ఒడిబియ్యం కార్యక్ర మాలు నిర్వహించారు. శ్రీకృ ష్ణుడు, యశోద, గోపిక వేషధా రణల్లో పిల్లలు అందరినీ అల రించారు. అంతేకా కుండా భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర పరిస్థితి దయనీయం

## ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : గత ప్రభుత్వం చేసిన అప్పులతో రాష్ట్రం సర్వ నాశనమైందని మదన పల్లి ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో చేసిన అప్పులతో ఆదాయం కన్నా చెల్లింపులే ఎక్కువగా ఉన్నా యని, రాష్ట్రానికి రాజధాని లేదని, క్యాపిటల్ సిటీ ఎక్కడ అంటే ఆకాశంవైపు చూపాల్సిన దుస్థితి నెలకొన్నదన్నారు. మదనపల్లి మున్సిపాలిటీకి చెందిన రూ.20 కోట్లు జనరల్ ఫండ్స్ ప్రభుత్వం ఖజానా జీరో అకౌంటుకు చేరాయని ఆరోపించారు. ఇలాం టి పరిస్థితిలో చంద్రబాబుపైన విశ్వాసంతో 164 సీట్లు ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రజల దేనన్నారు. సంక్షేమం,అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే వ్యక్తి చంద్ర బాబు నాయుడని అన్నారు. మదనపల్లి నియోజకవర్గం లో కాలువలు రోడ్లు నిర్మాణానికిగాను 12కోట్ల రూపాయలతో పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నా రు. గోకులంలో 25 షెడ్లు అర్హులైన వారికీ ఇచ్చి న్యాయం చేస్తామన్నారు. కోమటివాని చెరువులో బోటింగ్,చెరువు చుట్టూ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయ డంతోపాటు రామ్ నగర్ పార్క్ అభివృద్ధిని విస్మరించారన్నారు. నియోజక వర్గంలోని ప్రజలు నేరుగా తనను కలిసి వారి సమస్యలు చెప్పడం జరుగు తొందని వారి సమస్యలు పరిష్కారంతో పాటు నియోజకవర్గం అభి వృద్ధి ఏకైక అజెండాగా పనిచేస్తున్నట్లు చెప్పారు.పార్టీని గెలిపించిన వారికి పెద్దపీట వేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు విద్యాసాగర్, నవీన్ చౌదరి, సుదీర్ఘ సుధాకర్, గౌస్ అజాం, పురుషోత్తం, వెంకటరమణా రెడ్డి, ముసలికుంట నాగయ్య, ప్రభాకర్, కత్తి లక్ష్మన్న, బాబు నాయుడు, రాధమ్మ, నాగూర్ వలి, షంషీర్, జేసీబీ వేణు,జేసీబీ మధుసూదన్ రెడ్డితో, లతీఫ్, మంజు, పూలకుంట్ల హరిబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు



పెద్దమండ్యం, మేజర్ న్యూస్ : మండలంలో భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించుకున్నారు. మం డల కేంద్రమైన పెద్దమండ్యంలో చిన్నా రులు శ్రీకృష్ణుడు, సత్యభామ వేషధారణ లు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో కృష్ణా ష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో శాసనసభ్యులు



రాజంపేట, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం ఆకేపాడులో ఆకేపాటి ఎస్టేట్లోని కృష్ణాష్టమి వేడుకల్లో రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమర్నాథరెడ్డి తన సతీమణి అమర జ్యోతితో కలిసి వేడుకలను తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యం అందరినీ ఆకర్షించింది. పూజ అనంతరం అందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. విద్యార్థుల వేషాధారణలు అందరినీ ఆకర్షించాయి.

# చిత్తూరు జిల్లా జేసీగా విద్యాధరి



నందలూరు, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా నందలూరు మండలానికి చెందిన గొబ్బిళ్ళ విద్యాధరిని చిత్తూరు జిల్లా జేసీగా నియమిచారు. ట్రిబుల్ ఐటీలో బీటెక్ చేసి చెన్నైలో ఐఏఎస్ పరీ క్షల కోసం సన్నాద్ధమాయరు. ఐదో ప్రయత్నంలో ఐఏఎస్ సాధిం చారు. ట్రిబుల్ ఐటీలో చదివి ఐఏఎస్ సాధించిన తొలివిద్యార్థిగా పేరు పొందారు. 2021బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి అయిన ఈమె 211ర్యాంకు సాధించారు. ఇపుడు అమేను చిత్తూరు జాయింట్ కలెక్టర్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది.

# శ్రీ కృష్ణుని కళ్యాణ మహోత్సవంలో మేడా విజయశేఖర్ రెడ్డి



నందలూరు, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ నందలూరు మండ లంలో అరవపల్లి గ్రామంలో వెలి సిన శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్య భామ సమేత శ్రీకృష్ణుని కళ్యాణ మహో త్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి హాజ రయ్యారు. వేద పండితులు ప్రత్యేక పూజలు చేసి ఆయనను ఆశీర్వదించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసా దాన్ని స్వయంగా వడ్డించి ఎన్డీయే నాయకులు కార్యకర్తలు కలుసుకొని ఆప్యా యంగా పలకరించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, తెదేపా బీసీ సెల్ అధ్య క్షులు తాటి సుబ్బరాయుడు, బిజెపి రాష్ట్ర బీసీ నాయకులు హిమగిరి యాదవ్, లెబక సర్పంచ్ నరసయ్య, టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, రాజంపేట పట్టణ తెలుగు యువత అధ్యక్షులు రాముయాదవ్, తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకులు మండెం నాగరాజు, పఠాన్ మహర్ ఖాన్,షేక్ మౌలా, దావన్ కొండయ్య, తుంటి రమణయ్య పాల్గొన్నారు,

# వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



రామాపురం మేజర్ న్యూస్: మండలంలో సోమవారం కృష్ణాష్టమి వేడుక లు అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన రామాపురంలోని హరిహరాలయంలో కృష్ణాష్టమి సందర్భంగా మండలంలోని ఆయా దేవాలయ భక్తులు శ్రీకృష్ణుని చిత్రపటంతో భారీ ఊరేగింపు నిర్వహించారు. మండలం లోని హిందూ ధార్మిక సంఘాలు. విశ్వహిందూ పరిషత్ వారు. బజరంగ్దళ్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ర్యాలీ నిర్దేశించి విశ్వహిందూ పరిషత్ అన్నమయ్య జిల్లా సహా సంయోజక్ వీరారెడ్డి మాట్లా డుతూ మండల ప్రజలందరితో కలిసి చేయడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం మండలం విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి భాస్కర్ రెడ్డి దామోదర నాయుడు మోహన్ నాయుడు కదిరయ్య మండలంలోని రాచపల్లె గ్రామానికి చెందిన విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండలంలోని బండపల్లి సమీపంలో ఉన్న ప్రేమాలయం వద్ద ఉన్న శ్రీకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రేమాలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం మదర్ థెరిస్సా

## – చైతన్య సంస్థ వ్యవస్థాపకులు ఎంపీ ఆనందన్




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వా హకులు ఎంపీ ఆనందన్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా 114వ జయంతి వేడు కలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఆమె చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యు లు పట్నం గిరిజమ్మాల్ మాట్లాడుతూ విదేశీ మహిళ అయిన మదర్ థెరిస్సా భారతదేశానికి వచ్చి ఇక్కడున్న అనాథలకు,అభాగ్యులకు,కుష్టు రోగులకు సేవలు అందించి భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న నోబుల్ శాం తి పురస్కారాన్ని తీసుకున్నారని తెలియజేశారు. అనంతరం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ సేవకు,ఓపికకు, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం మదర్ థెరిసా అన్నారు. ఆమెను స్ఫూర్తి దా యకంగా తీసుకుంటూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఎన్నో సేవా కార్య క్రమాలు చేపడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో చిన్నారులు చక్కగా మదర్ థెరిసా ఔన్నత్యాన్ని తమ ఉపన్యాసాలతో తెలియ జేశారు. కార్యక్రమం లో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్, జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి, ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రధానో పాధ్యా యురాలు పట్నం గిరిజమ్మ, ఉపాధ్యాయులు డి.అజయ్, వై.జనార్ధన, డి.రెడ్డి శంకర్, సి.ఆర్.రెడ్డి ప్రసన్న, కే.సుమలత చిన్నారులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సొంతింటి కల త్వరలో సాకారం

## ఎమ్మెల్యే షాజహాన్ బాషా హామీ



మదనపల్లె, మేజర్ న్యూస్ : మదనపల్లిలో పని చేస్తున్న పాత్రి కేయులకు ఇంటి స్థలాలతోపాటు ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మె ల్యే షాజహాన్ బాషా హామీ ఇచ్చా రు. సోమవారం మదనపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే స్వగృహం వద్ద ఎమ్మెల్యే షాజహాన్ బాషాను కలుసుకొని సుదీర్ఘ కాలంగా కలగానే మిగిలి పోయిన పాత్రికేయులకు ఇంటి పట్టాలను మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ పాత్రికేయులు అందరికీ ఇంటి స్థలాలను మంజూరు చేయడమే కాకుండా హౌసింగ్ను కేటాయి స్తామని హామీ ఇచ్చారు. మౌలిక సదుపా యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. పాత్రికేయులకు ఇంటి పట్టాలతోపాటు హౌసింగ్ సొసైటీ కింద ఇళ్ళ నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొనడం జరిగింది. ఇందులో అర్హులైన వారందరికీ న్యాయం జరుగుతుం దన్నారు. అనంతరం ప్రెస్క్లబ్ అధ్యక్షులు రమేష్ కోశాధికారి కిరణ్ మాట్లా డుతూ పాత్రికేయుల ఇంటి పట్టాలు, ఇంటి స్థలాలు ఇండ్లు మంజూరు చేయ డంపైన సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా చొరవతోనే విలేకరుల సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్న నిరీక్షణ కు తెరపడనున్నదని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రెస్క్లబ్ కమిటీ ప్రతినిధులు, పాత్రికేయ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ నిర్మించాలి

**సిపిఎం జమ్మలమడుగు ఇన్చార్జి నాయకులు మనోహర్ డిమాండ్**



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ నిర్మించాలని ఉపాధి అవకాశాలు కల్పించారు సిపిఎం జమ్మలమడుగు ఇన్చార్జి మనోహర్ డిమాండ్ చేశారు. జమ్మలమడుగు సిపిఎం పట్టణ కమిటీ సమావేశం జరిగిందన్నారు. ఈ సమావేశం ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జమ్మలమడుగు ఇన్చార్జి నాయకులు బి మనోహర్ మాట్లాడుతూ విభజన చట్టంలో కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అందులో భాగంగానే జమ్మలమడుగు ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ నిర్మించాలని డిమాండ్ చేశారు. చదువుకున్న యువతకు ఉపాధి లేక కడప జిల్లా కు చెందిన వేల మంది ఇతర రాష్ట్రాలకు వెళ్ళిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి ముఖ్యమంత్రి రెండుసార్లు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి మైలవరం మండలం కమ్మాలదిన్నెలో శంకుస్థాపన చేశారని తెలిపారు. జమ్మలమడుగు స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రస్తుత పాలకులు శంకుస్థాపనలకు పరిమితంగా కాకుండా జమ్మలమడుగు ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభించి ప్రజల ఆశలు నెరవేర్చాలని కోరారు జమ్మలమడుగు టౌన్ కార్యదర్శి జి ఏసుదాసు టౌన్ కమిటీ సభ్యులు విజయ్ వినయ్ నరేంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు

# కడపలో ఎల్ఐసి 2 రోజుల జోనల్ (3 రాష్ట్రాల) చెస్, క్యారమ్స్ టోర్నమెంట్

**ఆగస్ట్ 28 29 తేదీలలో కడప శ్రీనివాస రెసిడెన్సిలో**
**సీనియర్ డివిజనల్ మేనేజర్ జీకేవిఆర్ రవికుమార్**



కడప అగ్రికల్చర్ మేజర్ న్యూస్ : ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ఎల్ఐసి సిబ్బంది జోనల్ చెస్, క్యారమ్స్ టోర్నమెంట్ కడపలో నిర్వహిస్తున్నట్లు లిఎల్ఐసి కడప డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ జి కె ఆర్ వి రవికుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ జోనల్ టోర్నమెంటుకు ఈ మూడు రాష్ట్రాల పరిధిలోని 17 డివిజన్ల నుండి మొత్తం 80 మంది క్రీడాకారులు హాజరవుతున్నట్టు తెలిపారు. ఇందులో 40 మంది క్యారమ్స్, 40 మంది చెస్ ఆడతారని అన్నారు. మొత్తం 80 మందిలో 40 మంది చెస్, క్యారమ్స్ మహిళా క్రీడాకారిణులు పాల్గొంటున్నట్టు తెలిపారు. ఆగస్టు 28 ఉదయం 10 గంటలకు మద్రాస్ రోడ్ లోని హెూటల్ శ్రీనివాస రెసిడెన్సిలో ఈ టోర్నమెంట్‌ను ఎల్ఐసి జోనల్ హెచ్ ఆర్ డి రీజనల్ మేనేజర్ కె.వి సత్యవాణి ప్రారంభిస్తారని అన్నారు.లి ఒక ప్రభుత్వ రంగ సంస్థగా క్రీడలకు సముచిత రీతిలో ఎల్ఐసి ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. టోర్నమెం ట్‌ను జయప్రదంగా నిర్వహించేందుకు తగిన కమిటీలు, ఏర్పాట్లు చేసామన్నారు. గతంలో కూడా కడపలో జోనల్ స్థాయి టోర్నమెంట్లు నిర్వహించిన చరిత్ర ఎల్ఐసి కి ఉందని అన్నారు. తాజా టోర్నమెంట్ లో లిఅంతర్జాతీయ ఎల్ఐసి క్రీడాకారిణి, హైదరాబాద్ డివిజన్ ఉద్యోగి అపూర్వ పాల్గొంటున్నారనిలి తెలిపారు. ఈ రెండు రోజుల టోర్నమెంటు 29 గురువారం సాయంత్రం ముగుస్తుందని అన్నారు.

# సింగరయ్య స్వామి పూజారి మృతి



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని సింగరాయ పల్లె దిగువ పల్లె బంగ్లా అటవీ ప్రాంతంలో వెలసిన ఉన్న సింగరాయ స్వామి దేవాలయంలో గత 35 సంవత్సరాలుగా పూజారిగా ఉంటున్న సాదు శ్రీరాములు 75 అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత సింగరాయ స్వామి భక్తులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాదు శ్రీరాములు మృతి దేవాలయానికి తీరని లోటు అన్నారు.

# ప్రజా సమస్యలు తీర్చేందుకే ప్రజా దర్బార్

**ఎంపీ అవినాష్ రెడ్డి**



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల జగన్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజా సమస్యలు తీర్చేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు వేడుకలను వైసిపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన పలు వినతులను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు సిఫారసు చేస్తూ ,మరి కొన్నింటిని ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఎంపీ అవినాష్ రెడ్డి కృషి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్య తలెత్తిన నేను ఉన్నాను అంటూ ప్రతి ఒక్కరి లోను ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, కొన్ని విషయాల పట్ల ప్రతి ఒక్కరు ఓర్పు సహనంతో వైసిపి ప్రభుత్వం వచ్చేంతవరకు అధైర్య పడకుండా ఉండాలని, మంచి రోజులు మనకు కూడా వస్తాయని వైసిపి నాయకులలో కార్యకర్తలలో ధైర్యాన్ని నింపుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# రసాయన ఎరువులు వద్దు సేంద్రియ ఎరువులు ముద్దు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ : మండల పరిధిలో సేంద్రియ ఎరువుల గురించి రైతులకు అవగాహన అవగాహన కల్పిస్తూ ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణ మాట్లాడుతూ రసాయన ఎరువులు వద్దు సేంద్రియ ఎరువులు ముద్దు అని రైతులకు తెలిపారు అలాగే రైతులకు సేంద్రియ ఎరువుల గురించి దిగుబడి వచ్చేలాగున తెలిపారు ఆర్గానిక్ ఎరువులు వాడడం వల్ల నాణ్యత దిగుబడి ఎక్కువగా వచ్చే లాగున రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని ఆదర్శ రైతులు మరియు పెద్దలు మరియు ఫీల్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నుతలపల్లిలో ఘనంగా శ్రీకృష్ణ అష్టమి వేడుకలు





లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని, రామన్నుతలపల్లి గ్రామంలో శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు, ఘనంగా నిర్వహించారు, ఆ గ్రామంలో, వేదమంత్రాలతో, స్వామివారికి అభిషేక అర్చన నిర్వహించారు. అలాగే ఆగ్రామంలోని, యూత్ విద్యార్థి విద్యార్థులు ఉట్టికొట్టే కార్యక్రమంలో పిల్లలు,పెద్దలు, ఉల్లాసంగా, ఉత్సాహంగా, నిర్వహించారు, సాయంత్రం మేళ తాళాలతో, భజన కట్టెల కోలాటాల నడుమ స్వామివారిని గ్రామోత్సవం, నిర్వహించారు, ఆ గ్రామోత్సవంలో ఆ గ్రామస్తులు స్వామివారికి టెంకాయలు కొట్టి పూజలు చేసి ఆ స్వామి వారిని ఏడుకొన్నారు.గ్రామ ప్రజలు పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏకీకృత పెన్షన్ పథకం ఆమోదయోగ్యం కాదు పాత పెన్షన్ పునరుద్ధరణే ఏకైక పరిష్కారం.

**యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయ కుమార్**



గోపవరం, మేజర్‌న్యూస్: సోమవారం ఉదయం బద్వేలులోని స్థానిక ఎన్జీవో హెూంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో యుటీఎఫ్ కడప జిల్లా అధ్యక్షుడు మాదన విజయ్‌కుమార్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఏకీకృత పెన్షన్ స్కీమ్యు యుపిఎస్ ఆమోదయోగ్యం కాదని దానిని అంగీకరించే ప్రశ్న లేదని అయన అన్నారు. ఉద్యోగులను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం కేవలం ఎన్‌పీఎస్ పేరును యూపీఎస్‌గా మార్చిందని ఆరోపించారు. 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు 50 శాతం పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60 శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని యుపిఎస్ పెన్షన్ విధానంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ తో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ఇందులో ప్రస్తావించకపోవడం, పైగా ఈ పథకం అమలు ఐచ్ఛికం అని పేర్కొనడంలోనే అసలు మోసం దాగి ఉందన్నారు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ లేకుండా సర్వీసును బట్టి 50 శాతం పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే తమకు ఆమోదయోగ్యమని ఆయన పేర్కొన్నారు. యుపిఎస్ అనేది కేవలం ఆంధ్రప్రదేశ్ యొక్క అష్యూర్డ్ పెన్షన్ స్కీమ్ యొక్క కాపీ అని మరియు నూతన పెన్షన్ పథకం యొక్క సంస్కరణకు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తుందని, ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన పేర్కొన్నారు. పాత పెన్షన్ స్కీమ్ (ఓపిఎస్) అమలు అనేది దేశవ్యాప్తంగా ముఖ్యమైన రాజకీయ సమస్యగా మారిందని, గత లోక్‌సభ ఎన్నికలను సైతం ఇది ప్రభావితం చేసిందని ఆయన తెలిపారు. ఉద్యోగులలో వ్యతిరేకత, సమీప భవిష్యత్తులో రాజకీయ పరిణామాలను పరిగణనలోకి తీసుకుని, కనీస ఉపశమనం అందించడానికి కేంద్ర ప్రభుత్వం యొక్క ఎత్తుగడ, మోసపూరిత వ్యూహంగా ఏకీకృత పెన్షన్ పథకం (యుపిఎస్) విధానాన్ని ప్రవేశపెట్టిందని ఆయన ఆరోపించారు. పాత పెన్షన్ పథకానికి ప్రత్యామ్నాయంగా ఏకీకృత పెన్షన్ పథకం అమలు ఆమోదయోగ్యం కాదని, పాత పెన్షన్ పథకాన్ని పూర్తిగా పునరుద్ధరిడమే ఏకైక పరిష్కారమని ఆయన తెలిపారు. పాత పెన్షన్ అమలు కోసం ఎఫ్‌ఆర్డిఏ చట్టాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. పాత పెన్షన్ అమలయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో యుటిఎఫ్ బద్వేలు మండల ప్రధాన కార్యదర్శి కె.సుధాకర్, ట్రెజరర్ ఎ.గుర్రయ్య, గోపవరం మండల అధ్యక్షుడు వీరదాసరి క్రిస్టఫర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్.ఎం.డి.గౌస్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి




యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : శ్రీ కృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని జువారి కర్మాగారంలోని డిఏవి స్కూల్ నందు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం, ఉట్టికొట్టుట, పిల్లలను బాగా అలరించాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రినిసిపాల్ వేణుగోపాల స్వామి నాయుడు మాట్లాడుతూ ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల్లో నైపుణ్యాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. ఈ కార్యక్రంలో పిల్లలు భరత నాట్యం నృత్యాలు పాటల పోటీలు ఉట్టి కొట్టడం లాంటి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. చిన్నపిల్లలు చిన్ని కృష్ణుని వేషధారణ లో చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రతి ఒక్కరికి ప్రిన్సిపాల్ వేణుగోపాల నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

## లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాండియా రీజనల్ ఛైర్మన్‌గా ఎస్వీ రమణ



రాజంపేట, మేజర్ న్యూస్: లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాండి యా రీజనల్ చైర్మన్‌గా రాజం పేటకు చెందిన ఎస్వీ రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నెల్లూరు లో ఆదివారం జరిగిన లయన్స్ క్లబ్ సమావేశంలో ఆయన్ను ఎన్ను కున్నారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఎస్వి రమణ మాట్లాడుతూ.. సమాజ సేవ చేయడానికి ఈ పదవి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రాజంపేటలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

## వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట మండలంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. స్థానిక శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు సాయిబాబాతో పాటు ఏర్పాటు చేసిన శ్రీకృష్ణునికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తగిని ఏర్పాట్లు చేశారు. కాగా నగర పంచాయతీ పరిధిలోని రవీంద్రనాథ్ గుప్తా మనవడు పన్విత్ సాయికి చేసిన శ్రీకృష్ణని వేషాధా రణ అందరికీ ఆకట్టుకుంది.

## నందమూరి రామారావు చిత్రపటానికి పూజలు



తంబళ్లపల్లి ,మేజర్ న్యూస్ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు చిత్రపటానికి టీడీపీ నాయకులు పూజలు నిర్వగించారు, సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు గల యన్‌టీఅర్ ఘాట్ నందు రామారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మనము ఏనాడూ శ్రీకృష్ణుణ్ణి చూడలేదు మరియు ఎవరూ చూసివుండరు అయితే యన్టీఆర్ ను చూస్తే శ్రీకృష్ణుణ్ణి చూసినట్టే అని అన్నారు, ఈ కార్యక్రమంలో మండలప్రధాన కార్యదర్శీ కృష్ణ మూర్తి నాయుడు, పురుషోత్తం, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, గ్రామ అధ్యక్షుడు శివ స్వామి రెడ్డి, రామాంజులు, వెంకటరెడ్డి, శివ, రామలింగారెడ్డి, శంకర్ రెడ్డి, శేఖర ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సై సన్మానించిన కన్స్యూమర్ ఫోరం సభ్యులు



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శ్రీనివాసులను ను ఆంధ్ర ప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు తిరుపాల్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల ఎస్ఐని సుండుపల్లె మండల సిఆర్‌పిఎఫ్ సభ్యులు రాయలసీమ జోనల్ అధ్యక్షులు దర్బార్‌భాష సభ్యులు అందరూ కలిసి సుండుపల్లె ఎస్సై శ్రీనివాసులను ని మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువతో సన్మానిం చారు. వారు మాట్లాడుతూ వినియోగదారుల హక్కులను కాపాడాలని, 1986లో చట్టం అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టాన్ని 2019లో మార్పు లు చేసి, వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొందించా రన్నారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్‌లైన్‌లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్‌వర్డులను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచు కోవద్ద న్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ, కస్టమర్ కేర్ నంబరు సరి చూసుకోవాలని సూచించారు. డిజిటల్ పేమెంట్, క్యూఆర్ కోడ్, మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు జరిపే ముందు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేట ప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తప్పకుండా రశీదు పొందాలని సూచించారు. మోసానికి గురైతే కన్జూమర్ ఫోరంలో ఫిర్యాదు చేయాలనీ సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగరాజా, అగ్రికల్చర్ ప్రెసిడెంట్ అమ్రు నాయక్, సుండుపల్లి మండల ఎగ్జిక్యూటివ్ మేనేజర్ షేక్ సలీం. ఎగ్జిక్యూటివ్ నెంబర్ 2 మంద నాగార్జున, సహదేవ నాయక్ పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2 నుండి బిజెపి సభ్యత్వ నమోదు ప్రక్రియ



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: రైల్వే కోడూరు సీనియర్ నాయకులు తిరుమలరెడ్డి చంగల్రెడ్డి ఆధ్వర్యంలో కొర్లకుంట క్రాస్ నందు బిజెపి సభ్యత్వం పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం చంగల్ రాజు రాష్ట్ర నాయకులు పనతల సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు పణతల సురేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంలో రానున్న రోజుల్లో బిజెపి పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని కార్యకర్తలంతా ప్రతి ఒక్కరు వేలాది సభ్యత్వాలు చేసి బిజెపి పార్టీకి గ్రామస్థాయి నుండి పటిష్టంగా క్యాడర్ ఏర్పాటు చేయాలని కార్యకర్తలకు సూచించారు అనంతరం నియోజకవర్గ ఇన్చార్జి గడ్డం చంగల్ రాజు మాట్లాడుతూ మోడీ నాయకత్వం దేశానికి దేశ ఆర్మీకి అవసరమని అన్నారు రాష్ట్ర ప్రగతికి బిజెపి అధినాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం అవసరమన్నారు రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యమని అన్నారు సభ్యత్వ నమోదు ప్రక్రియ బిజెపి శ్రేణులు అంతా ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఒక్కొక్కరు కనీసం 1000 సభ్యత్వాలు చేయాలన్నారు కార్య క్రమంలో నియోజకవర్గ బిజెపి యువనాయకులు ముక్కా రూపేష్ రెడ్డి సభ్యత్వ నమోదు కన్వీనర్ బాబు సుమన్‌రెడ్డి వేణుగోపాల్ రెడ్డి కేశవరాజు మంగంపేట బిజెపి యువ నాయకులు ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు

# నేత్ర పర్వంగా శ్రీ కృష్ణ సత్యభామ సమేత రూపిణీ కళ్యాణము





నందలూరు , మేజర్ న్యూస్ మండలం అరవపల్లె లోని శ్రీ గీతా కృష్ణ గీతా మందిరం వద్ద శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ కృష్ణ సత్యభామ సమేత రూపిణీ కళ్యాణము అంగరంగ వైభవంగా జరిగింది. కల్యాణంకు ఉబయదారులు భారతాల శివా యాదవ్ లక్ష్మీదేవి దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, తాళిబొట్టు సమర్పించారు.అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగిన వేద పండితులు బండత్మకూరు శివ కుమార్ శర్మ,సరస రవి శర్మ,రవి శర్మ,సునీల్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కల్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కల్యాణ వరులను పట్టు వస్త్రాలతో,స్వర్ణా భరణాలతో, వివిధ రకాల పుష్పాల తో అలంకరించారు. హారతి, హెూమం,మాంగళ్య ధారణ తో కళ్యాణం వేడుకగా ముగిసింది.కల్యాణ ప్రాంగణం హారేరామ హరేకృష్ణ నినాదాలతో ప్రతిధ్వనించింది.చిన్నారులు చిన్ని కృష్ణుని వేష ధారణ లో కల్యాణం కు తరలి వచ్చి అలరించారు. అనంతరం పాల్గొన్న భక్తులకు ముత్యాల తలంబ్రాలు, రవిక ,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయంలోని మూల విరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున భక్తులకు అన్న సంతర్పణ గావించారు. కళ్యాణానికి ముందు గోపూజ నిర్వహించారు.ప్రజా ప్రతినిధులు రాజంపేట ఎమ్మెల్యే రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ చంగల్ రాయుడు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి, అఖిలభారత యాదవ మహాసభ ప్రధాన కార్యదర్శి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి భారతాల శ్రీధర్ యాదవ్, తదితరులు కళ్యాణంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఏకీకృత పెన్షన్ పథకం ఆమోదయోగ్యం కాదు

## పాత పెన్షన్ పునరుద్ధరణే ఏకైక పరిష్కారం

### యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా సిపియస్ కన్వీనర్ సి.వి.రమణమూర్తి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఏకీకృత పెన్షన్ స్కీమ్ (యుపిఎస్) ఆమోదయోగ్యం కాదని, దానిని అంగీ కరించే ప్రశ్నే లేదని యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా సిపియస్ కన్వీనర్ సి.వి. రమణ మూర్తి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం కేవలం ఎన్‌పీఎస్ పేరును యూపీఎస్‌గా మార్చిందని ఆరోపించారు. 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు 50 శాతం పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60 శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని యుపిఎస్ పెన్షన్ విధానంలో కేంద్ర ప్రభుత్వం ప్రక టించినప్పటికీ, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ తో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ఇందులో ప్రస్తావించక పోవడం, పైగా ఈ పథకం అమలు ఐచ్ఛికం అని పేర్కొనడంలోనే అసలు మోసం దాగి ఉందన్నారు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ లేకుండా సర్వీసును బట్టి 50 శాతం పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే తమకు ఆమోదయోగ్యమని ఆయన పేర్కొ న్నారు. యుపిఎస్ అనేది కేవలం ఆంధ్రప్రదేశ్ యొక్క అష్యూర్డ్ పెన్షన్ స్కీమ్ యొక్క కాపీ అని నూతన పెన్షన్ పథకం సంస్కరణకు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తుందని, ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన పేర్కొన్నారు. పాత పెన్షన్‌స్కీమ్ (ఓపిఎస్) అమలు అనేది దేశవ్యాప్తంగా ముఖ్యమైన రాజ కీయ సమస్యగా మారిందని, గత లోక్‌సభ ఎన్నికలను సైతం ఇది ప్రభావితం చేసిందని ఆయన తెలిపారు. ఉద్యోగులలో వ్యతిరేకత సమీప భవిష్యత్తులో రాజకీయ పరిణామాలను పరిగణనలోకి తీసుకుని, కనీస ఉపశమ నం అందించడానికి కేంద్ర ప్రభుత్వం ఎత్తుగడ, మోసపూరిత వ్యూహంగా ఏకీకృత పెన్షన్ పథకం (యుపిఎస్) విధానాన్ని ప్రవేశపెట్టిందని ఆయన ఆరోపించారు. పాతపెన్షన్ పథకానికి ప్రత్యామ్నాయంగా ఏకీకృత పెన్షన్ పథకం అమలు ఆమోదయోగ్యం కాదని, పాత పెన్షన్ పథకాన్ని పూర్తిగా పునరుద్ధరించడమే ఏకైక పరిష్కారమని ఆయన తెలిపారు. పాత పెన్షన్ అమలు కోసం ఎఫ్ఆర్డిఏ చట్టాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. పాత పెన్షన్ అమలయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# హెల్పింగ్ మైండ్స్ సేవలకు లభించిన అరుదైన గౌరవం



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : మదర్ సర్వీస్ సొసైటీ స్వ చ్ఛంద సేవా సంస్థ రెండవ వార్షి కోత్సవం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజ ధాని విజయవాడలో హనుమం త రాయ గ్రంథాలయంలో నిర్వహిం చారు. మదర్ సర్వీస్ సొసైటీ రెం డవ వార్షికోత్సవాన్ని పురస్కరిం చు కుని సమాజసేవకు అంకితమై వివిధ రంగాల్లో స్వచ్ఛంద సేవా కార్య క్రమా లు చేస్తున్న వారిని ప్రోత్సహిస్తు స్వతంత్ర సమరయోధులు, మహనీయుల ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, తమిళనాడు 5 రాష్ట్రాల స్వచ్ఛంద సేవ కులకు జాతీయ అవార్డులు ప్రదానం చేశారు.అందులో భాగంగా హెల్పింగ్ మైండ్స్ సేవలకుగాను మదర్ థెరిస్సా జాతీయ అవార్డును హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్‌కు దుశ్శాలువ కప్పి,ప్రశంస పత్రం తో అవార్డ్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో మదర్ సర్వీస్ సొసైటీ సంస్థ అధ్య క్షులు మల్లాది ప్రసాదరావు,హ్యూమన్ రైట్స్ ఫౌండర్ బొడ్డుపాటి దాస్, సినీ నిర్మాత ముసా అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యపూజేశ్వర ఆలయాన్ని సందర్శించిన చమర్తి



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం వంతాటిపల్లె గ్రామ పంచాయతీ లంకమల్ల అడవుల్లో వెలసిన శ్రీ నిత్యపూజేశ్వర కోనను సోమ వారం అన్నమయ్య జిల్లా పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు శివ పార్వతులను దర్శించుకున్నారు ఆలయ మర్యాదలతో ఎండోమెంట్ శాఖ వారు సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అయ్యాక తన మొక్కులు తీర్చడానికి స్వామివారిని దర్శించుకున్నా అని ఆయన అన్నారు నిత్య పూజ కోన అభివృద్ధి కొరకు పూర్తిగా సహకరిస్తానని అన్నారు కొంతమంది భక్తులు మహిళలకు స్నానపు గదులు నిర్మించాలని నా దృష్టికి తీసుకొచ్చారని తప్పకుండా నా వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు పంచలింగాల రోడ్డు అభివృద్ధి కొరకు రోడ్లు భవనాలు శాఖ, ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి జిల్లా సర్వోన్నత అధికారి దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్




వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక పాపాఘ్ని నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు సీజ్ చేసినట్లు వేంపల్లె సీఐ ఏ.సురేష్ రెడ్డి తెలిపారు. అందిన సమాచారం మేరకు ఆదివారం అర్ధరాత్రి తమ సిబ్బందితో కలిసి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై దాడులు చేశారు. ఈ క్రమంలో పాపాఘ్ని నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని స్టేషన్‌కు తరలించినట్లు వెల్లడించారు. వారిపై కేసులు నమోదు చేసి, పులివెందుల ఎస్ఈబి అధికారులకు అప్పగించారన్నారు. సిఐ మాట్లాడుతూ ఏవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు వితరణ




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ సభ్యులు అన్నమయ్య జిల్లా పెన గలూరు మండలం వెలగ చర్ల గ్రామానికి చెందిన సుబ్బిగారి చంద్రశేఖర్ తండ్రి కీ:శే 'సుబ్బిగారి వెంకటయ్య 5వ వర్ధంతి పురస్కరించుకొని ప్రొద్దుటూరు పట్టణంలోని యానాది కాలనీలో నివసించే కాంతమ్మ నిరుపేద మహిళకు 2 నెలలు నిత్యవసర సరుకులు అందజేశారు. మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో 130 మంది అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించాము. కాంతమ్మ షుగర్ వ్యాధితో సరిగ్గ నడవలేని పరిస్థితి, కొద్దిరోజుల క్రితం తన కొడుకు కూడ మరణించాడు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగ వికసిత ఫౌండేషన్ అధ్యక్షు రాలు శూలం లక్ష్మీదేవి, పామిడి వీరయ్య యాదవ్ అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



వేంపల్లె మేజర్‌న్యూస్: మండలం వ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక వడ్డెర వీధిలోని శ్రీకృష్ణ ఆలయం, గండి రోడ్డులోని శ్రీకృష్ణుడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పిల్లలు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేరంగుల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణాష్టమి వేడుకల్లో తులసిరెడ్డి..**

వీరపునాయునిపల్లె మండలం, సంగాలపల్లి శివకృష్ణ గోసంరక్షణ శాలలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ శ్రీమహావిష్ణువు దశవతారాల్లో కృష్ణావతరం 8వ అవతారమన్నారు. ద్వాపర యుగంలో కంసుడు, శిశుపాలుడు తదితర దుష్టులను శిక్షించి ధర్మాన్ని కాపాడేందుకు శ్రీకృష్ణుడు శ్రావణమాసంలో కృష్ణపక్షమి అష్టమి నాడు దేవకీ వసుదేవుల పుత్రునిగా జన్మించినాడన్నారు. అలాగే ఉట్టికొట్టుట కార్యక్రమంలో తులసిరెడ్డి పాల్గొన్నారు. విజేతలైన అనసూయమ్మ, చంద్రకు బహుమతులు ప్రదానం చేశారు. కృష్ణాష్టమి వేడుకలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న రాజశేఖర్ రెడ్డి దంపతులను తులసిరెడ్డి అభినందించారు. గోశాల నిర్వహకులు రఘునాథ్ రెడ్డి, జయరామిరెడ్డి, నందకుమార్ రెడ్డి, మల్లేశ్వర రెడ్డి, చంద్రారెడ్డి, ఉత్తన్న, వినయ్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రతిష్ట మహోత్సవం శాంతియుతంగా జరిగేందుకు అందరూ సహకరించాలి

**సీఐ పురుషోత్తం రాజు**



చెన్నూరు మేజర్‌న్యూస్: చెన్నూరు ట్రంకు రోడ్డులోని లలితాంబిక సమేత నాగేశ్వర ఆలయం నందు మంగళవారం నుంచి జరిగే ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శాంతియుతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని చెన్నూరు సిఐ పురుషోత్తం రాజు అన్నారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో హిందూ,ముస్లిం పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులు పాటు జరిగే ఈ మహోత్సవాన్నీ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. శివాలయానికి మసీదు ఎదురుగా ఉన్నందున వారికి ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేవిధంగా శివాలయంలో పూజలు నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఉత్సవానికి సంబంధించిన ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలన్నారు.మత సామరస్యానికి చెన్నూరు పెట్టింది పేరని కాబట్టి అందరూ సోదర భావంతో మెలిగి ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అలా కాకుండా ఎవరైనా రెచ్చగొట్టే మాటలు మాట్లాడటం లేదా గొడవలకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కల్లూరు విజయభాస్కర్ రెడ్డి,ఇందిరెడ్డి శివారెడ్డి,జి.ఎన్ భాస్కర్ రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి,ఆకుల ప్రసాద్ బాబు,నీలం శ్రీనివాస్ రెడ్డి,నీలం గోవిందరెడ్డి,షబ్బీర్ హుస్సేన్, అన్వర్ బాషా,అబ్దుల్ రబ్, హస్రత్,జుమన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకలు.. ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ



తొందూరు మేజర్ న్యూస్ : నందగోపాలుడి పండుగ అంటే తెలుగు రాష్ట్రాల్లో ఎంత గొప్పగా నిర్వహిస్తారో వర్ణించలేము. వారం రోజులు ముందే ఊరువాడ ఏకమవడంతో పాటు ప్రభుత్వ, ప్రవేట్ రంగ పాఠశాలలో సైతం ఈ నందగోపాలుడి పండుగ నిర్వహిస్తారు. చిటి పొట్టి చిన్నారులంతా నంద గోపాలుడు, యశోద, గోపికలు, వేషధారణలో సందడి చేసి భక్తిలో మునిగి తెలుతారు. ఉట్టికొడుతూ సందడి చేస్తుంటారు. తెలుగు సంస్కృతి,సాంప్రదాయంలో అత్యంత ఆధ్యాత్మికంగా ఆనందంగా నిర్వహించే ఈ పండగ తొందూరు మండలంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో చిన్నారులకు ప్రత్యేకంగా కృష్ణుడు వేషధారణలో అలరించారు.

## జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు





పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందల పట్టణ పరిధిలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలను వైసీపీ నాయకుల, మరియు స్వర్ణకార సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన అని పురస్కరించుకుని స్వర్ణకారులు ఎంపీ అవినాష్ రెడ్డిని దుశాల్వాతో గజమాలతో సత్కరించి, వైసిపి నాయకులు ఏర్పాటుచేసిన కేకును ఎంపీ అవినాష్ రెడ్డి కట్ చేసి వైసిపి శ్రేణులకు ప్రతి ఒక్కరికి కేక్ అందించారు. అనంతరం ప్రతి ఒక్కరూ ఎంపీ అవినాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజలకు సేవలు అందించే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ నా జన్మదినాన్ని పురస్కరించుకొని వచ్చిన ప్రతి కార్యకర్తను నాయకులను మరువలేని జ్ఞాపకాలుగా నా మదిలో నిలిచిపోతాయని ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప 21వ వార్డు కౌన్సిలర్ కోడి రమణ, ఓతూరు రసూల్, చంద్రమౌళి, స్వర్ణకార సంఘాం ప్రెసిడెంట్ నూరుల్లాహ్ అధ్యక్షులు బొల్లు.రవికుమార్ ఇతర వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అదమరిస్తే అంతే సంగతి



తొందూరు మేజర్‌న్యూస్ : పులివెందుల – ముద్దనూరు ప్రధాన రహదారి మార్గమధ్యంలో క్రిష్టంగారిపల్లె బస్టాండ్ సమీపంలోని గంగమ్మ చింతల గుడికి వెళ్లే మలుపు వద్ద రహదారి పక్కన లోతైన గొయ్యి ప్రమాదాన్ని తలపిస్తుంది. ఆదమరిచి వెళ్తే ఇక అంతే సంగతి. నిత్యం రద్దీగా తిరిగే ప్రధాన రహదారి కావడంతొ ప్రమాదాలు జరగుకముందే తగు చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రహరి గోడను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. అయితే అధికారులు ఎలా స్పందిస్తారో వేచిచూడాల్సిందే.

## కృష్ణాష్టమి వేడుకల్లో మురిపించిన చిన్ని క్రిష్ణులు

కడప, మేజర్‌న్యూస్ : చిన్ని చిన్ని కృష్ణులు, సత్యభామల వేషధారణలతో చిన్నారులు మురిపించగా జిల్లా వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా కృష్ణ ఆలయాలు కిక్కిరిసి పోయాయి. పాటశాలల్లో శనివారమే శ్రీకృష్ణాష్టమి పండుగలు చేసుకోగా సోమవారం జిల్లా వ్యాప్తంగా వేడుకలకు జరుపుకున్నారు. ఉదయం ,సాయంత్రం కృష్ణుల గుడులకు గుళ్ళకు వెళ్లారు. భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుని పూజలు చేసి, వేడుకున్నారు .కృష్ణాష్టమి సందర్భంగా వేడుకలు జరుపుకున్న తల్లిదండ్రులు చిన్నారులకు శ్రీకృష్ణుడు, సత్యభామ వేషధారణలు వేసి మురిపం తీర్చుకొని పండుగ జరుపుకున్నారు. ఏ వీధిలో చూసిన, ఈ ఇంటిలో చూసిన చిన్నారుల శ్రీకృష్ణుడు,సత్యభామల వేశ దారణలు అబ్బురపరిచాయి.





## వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు



సింహాద్రిపురం మేజర్ న్యూస్ : సింహాద్రిపురంలో నూతనంగా పున:నిర్మాణం జరిగిన శ్రీవేణోపాలస్వామి ఆలయంలో సోమవారం శ్రీ కృష్ణ అష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన వేణుగోపాల స్వామివారికి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకాలు సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాలు అనంతరం ప్రత్యేక అలంకారంలో శ్రీ వేణుగోపాలస్వామి దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులచే భక్తి కీర్తనలు భజనలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

## పులివెందల లో ఇంతే... ప్రభుత్వ సచివాలయ బోర్డ్ లో మాజీ సీఎం ఫ్లెక్సీ ఫోటో

### చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు
### టిడిపి కడప జిల్లా కార్యదర్శి పూజారి వీరభద్రారెడ్డి

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : మాజీ సీఎం పులివెందుల ఎమ్మెల్యే ఫ్లెక్సీలు దర్శమిస్తున్నాయి . పులివెందులలో ప్రభుత్వ కార్యాలయంలో అయినటువంటి రాజీవ్ కాలనీ 20వ వార్డు సచివాలయ కూడా కొన్నిచోట్ల ఇలాగనే ఉన్నాయని మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారని టిడిపి జిల్లా కార్యదర్శి వీరభద్రారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ ఇవి గుర్తించి అధికారులు చర్య తీసుకొని ఇప్పుడున్న సీఎం నారా చంద్రబాబునాయుడు ఫోటో, పవన్ కళ్యాణ్ ఫోటో ఉంచుతారని మీకు తెలియజేస్తున్నాం మరియు ముఖ్యంగా పులివెందులలో అధికారులు అప్పుడున్న కమిషనర్ నరసింహారెడ్డి గాని ఇంకా కొంతమంది అధికారులు గానీ వైయస్ మనోహార్ రెడ్డి ఏం చెప్తే అది ఆయన కనుసైగలో చేసేవారు.ఇది కూడా అంతే ఆయనకు తెలియకుండా ఏం జరగకూడదు ఇప్పుడు కూడా ఇవన్నీ తొలగించుకోకుండా ఉండడానికి కారణం ఇప్పుడున్న కౌన్సిలర్లు వాళ్ళందరికీ వైయస్ మనోహార్ రెడ్డి మరి ఇవన్నీ మేము మంత్రి దృష్టికి తీసుకుపోయి మున్సిపల్ మినిస్టర్ కి తెలియజేస్తాం. అప్పుడున్న కమిషనర్ నరసింహారెడ్డి కి తోడున్న వారు, ఎనకున్న అందరూ ఎవరైనా అవినీతికి పాలుపడితే చర్యలు తప్పవు. టౌన్ ప్లానింగ్ వారు గాని డీఈ కానీ ఏఈ గాని ఎవరైతే తప్పు చేసినారో వాళ్లు కచ్చితంగా తప్పించుకోలేరు అని కడప జిల్లా కార్యదర్శిపూజారి వీరభద్ర రెడ్డి హెచ్చరించారు.



## వికలాంగుల కార్యాలయంలో మదర్ థెరిస్సా 114 వ జయంత్యోత్సవ వేడుకలు

### సప్తగిరి హోటల్ అధినేత కంభం జగదీశ్వరరెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : విశ్వమాత మదర్ థెరిస్సా 114వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సప్తగిరి హోటల్ యజమాని జగదీశ్వర్ రెడ్డి, వాసవిక్లబ్ పూర్వ అధ్యక్షులు సీఎంపీ పద్మనాభయ్య తదితరులు మదర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జగదీశ్వర్ రెడ్డి సమకూర్చిన దుప్పట్లను దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా అనాథల సేవకై తన జీవితాన్ని త్యాగం చేసిన విశ్వమహోన్నత మాతృమూర్తి మదర్ థెరిస్సా విగ్రహాన్ని పులివెందుల పట్టణంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంపీ డిస్పోజల్స్ యజమాని పద్మనాభయ్య, సప్తగిరి జగదీశ్వర్ రెడ్డి, వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు రఘునాథ రెడ్డి, రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నాయకులు చప్పిడి కృష్ణారెడ్డి, సంఘ కార్యవర్గ సభ్యులు శీలం సునీల్ కుమార్ , బషీర్, ఖదీర్ , అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని మందిరంలో వైసిపి ప్రముఖులు ప్రత్యేక పూజలు

### ఘనంగా శ్రీకృష్ణుని జయంతి వేడుకలు



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణంలోని భాకరాపురంలోని శ్రీకృష్ణ ఆలయంలో మూడు రోజులపాటు కృష్ణాష్టమి వేడుకలను ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా ఉదయం 7 గంటలకు హోమములు, సుదర్శన హోమం, లఘు పూర్ణాహుతి, కార్యక్రమాన్ని వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు వరదాచార్యులు, వేద పండితులు ఘనంగా నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఉత్సవ మూర్తులకు అభిషేకం హారతి తో పాటు ప్రత్యేక పూజలు, నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని దుశ్శాలవాలతో,పూలహారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 27వ తేదీ ఉదయం స్వస్తివాచనం, కలశారాధన, 10 గంటల నుండి రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ స్వామివారికి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, ధరణి రమణ, హరి, తదితరులు పాల్గొన్నారు.

## హిందువులంతా సాంప్రదాయంతో మెలగాలి




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: హిందువులంతా సాంప్రదాయంతో మెలగాలని హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన మాధవిలత అన్నారు. సోమవారం స్థానిక కామనూరులోని ప్రసన్న వేణుగోపాలస్వామి గోశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసినటువంటి మాధవిలత, బ్రహ్మ పదం కృష్ణమాచార్య హాజరయ్యారు మాధవి లత మాట్లాడుతూ హిందువులంతా ఒకచోట చేరి సాంప్రదాయంగా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. హిందువులంతా సాంప్రదాయంతో మెలగాలని ఆమె అన్నారు. చిన్నారులకు చిన్నప్పటి నుంచే మన సాంప్రదాయాలు విలువలు నేర్పించాలని ఆమె అన్నారు. ప్రపంచంలోనే హిందూ సంప్రదాయం చాలా గొప్పదని ఆమె అన్నారు. హిందువులంతా ఏకతాటిపై నడిచి ప్రతి పండుగలను విజయవంతం చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు చీతీరాల నాగార్జున రావు, వివేకానంద సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీనరసయ్య, మారెళ్ళ మల్లికార్జున రావు, విశ్వ హిందూ పరిషత్ నగర అధ్యక్షులు నాగ ముని రెడ్డి, చిప్పగిరి ప్రసాద్, వంకదార వీరభద్రయ్య, కాల్వ చలపతి, మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమాత ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ



కడప కల్చరల్ మేజర్‌న్యూస్: ఆగస్టు 29 నుండి కడప వేలాంగణి ఆరోగ్యమాత తిరుణాల మహోత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయని రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు కుటుంబ సభ్యులతో కలసి ఆరోగ్య ప్రధాయిని అయిన మరియ తల్లిని దర్శించుకుని పరిపూర్ణమైన ఆరోగ్యం తల్లి దీవెనలు పొందటానికి ప్రతి ఒక్కరూ ఆరోగ్యమాత ఉత్సవాలకు తరలి రావాలని కోరుతూ ఆరోగ్యమాత యువత బృందం ప్రేమతో ఆహ్వానిస్తోందిని సభ్యులు తెలిపారు బిషప్ గాలి బాలి ఆదేశాల మేరకు సోమవారం ఆరోగ్యమాత చర్చి నందు ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను యువత బృందం సభ్యులు ఆవిష్కరించారు. ఈకార్యక్ర మంలో వినీత్ రాజ్, విమల్, నవీన్ ప్రేమ్ చరణ్, సహాయ రాజ్ అమృత స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారకరామారావు నేషనల్ అవార్డ్ 2024 కు పొందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి

కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండల యోగా. టీచర్( సంఘ సేవకుడు) బిఎస్.నారాయణరెడ్డికి మదర్ సర్వీస్ సొసైటీ సేవా సంస్థ రెండవ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఎన్ టి ఆర్ జిల్లా అక్కినేని నాగేశ్వరరావు కళాకేంద్రం గాంధీనగర్ విజయవాడ పట్టణంలో పట్టణానికి చెందిన మదర్ సర్వీస్ సొసైటీ సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎం ప్రసాదరావు ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రస్థాయిలో స్వచ్ఛందంగా సేవ చేస్తున్న యజమానులను అందరిని గౌరవంగా నందమూరి తారక రామారావు నేషనల్ అవార్డ్ 2024తో సత్కరించటం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా సోమరాజు ఫౌండేషన్ ఎస్ డి రాజు, మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బి కళ్యాణ్ చక్రవర్తి, బీసీ సంక్షేమం సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బత్తుల సంజీవ రాయుడు పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి పలు రకాల సేవలు కొనసాగిస్తున్న ఎం ప్రసాదరావును అభినందించారు. ఎం ప్రసాదరావు మాట్లాడుతూ మిగులు భోజనాలు పంచటం రైల్వే స్టేషన్ ముందర నిర్భాగ్యంగా పడి ఉన్న అభాగ్యులకు సేవలు చేస్తూ ఉండటం బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు లాంటి వారికి సత్కారం చేయడం నేను భాగ్యంగా అదృష్టంగా భావిస్తున్నామన్నారు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు మాట్లాడుతూ నేను చేస్తున్నటువంటి సేవలను గుర్తించి ఈ రోజు నన్ను నందమూరి తారక రామారావు నేషనల్ అవార్డ్ తో సన్మానించినందుకు ఎం ప్రసాద్ రావు కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గతంలో అనాథ శవాలకు అంత్యక్రియలు మిగులు భోజనం అభాగ్యలకు అందజేయటం పేద పిల్లలకు చదువు కోసం సహాయపడడం లాంటి కార్యక్రమాలు




కొనసాగిస్తున్నందులకు సత్కరించారన్నారు. ముందు రోజులలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ ద్వారా దాతల సహకారంతో నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని బి యస్ నారాయణరెడ్డి తెలియజేశారు. అమ్మ ఫౌండేషన్ సభ్యులు సుధాకర్ యాదవ్, ఆపద్బాంధవ సేవా సమితి వ్యవస్థాపకులు డాక్టర్ మధుసూదన్ రావు, సోము శ్రీనివాసులు రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీనివాస రెడ్డి తదితర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పాల్గొన్నారు

## ఎస్ఐ ఓబన్నని కలిసిన వైసిపి నాయకులు



తొండూరు మేజర్ న్యూస్ : ఇటీవల తొండూరు ఎస్ఐగా నూతనంగా భాద్యతలు చేపట్టిన ఓబన్నని సోమవారం మండల వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. మండల వైయస్సార్ కాంగ్రెస్ మండల పరిశీలకుడు బండి రామముని రెడ్డి దాసరి గంగరాజు కొప్పల బంగారు మునెయ్యలు ఎస్ఐ ఓబన్న ని కలిసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కృషిచేయాలని కోరారు.

## సుంకర శ్రీనివాసులును కలిసిన దాసరి రవిశంకర్

కడప అర్బన్, మేజర్‌న్యూస్: ఉమ్మడి కడప జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాసులు ను కడప లోని ఆయన కార్యాలయంలో ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత దాసరి రవిశంకర్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి బుకే అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా రవిశంకర్ నియోజ కవర్గ సమస్యలు, పార్టీ విధి విధానాల గురించి మాట్లాడారు గ్రామ, పంచాయతీ,మండల నియోజకవర్గ స్థాయిలో జన సేన పార్టీ ని బలోపేతం చేసి పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజల పక్షాన పని చేయడం జరుగుతోందని అన్నారు ఈ సందర్భంగా సుంకర శ్రీనివాసులు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఎలాంటి సహకారమైనా అందిస్తానని తెలిపారు గత 23 వ తేదీ రాజంపేట నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సభలను విజయవంతం చేసిన నాయకులకు , కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలకు ఇద్దరూ ధన్యవాదాలు తెలిపారు అంతే కాకుండా రెండు జిల్లాల ప్రజలకు, పులివెందుల నియోజకవర్గ ప్రజలకు సుంకర శ్రీనివాసులు, దాసరి రవిశంకర్ లు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు ఇందులో కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.